నవభూమి
www.navabhoomi.in
5 | విజయవాడ
సోమవారం
01 । సెప్టెంబర్ । 2025

## సెరికల్చర్ సాగుకు రత్తయ్య సేవలు ఆదర్శనీయం

**దెందులూరు, ఆగస్టు 31 నవభూమి :** మెట్ట గ్రామాల్లో పట్టు పురుగుల పెంపకం సాగుకు దెందులూరు మండలం సెరికల్చర్ టెక్నికల్ అసిస్టెంట్ జి రత్తయ్య సేవలు ఆదర్శనీయమని సెరికల్చర్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసు అన్నారు. ఆదివారం దెందులూరు మండలం టెక్నికల్ అసిస్టెంట్ జి రత్తయ్య ఉద్యోగ విరమణ సభ అంగరంగ వైభవంగా జరిగింది. పట్టు పరిశ్రమల శాఖ రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ రామరాజు ఎస్ఓ రమేష్ ఇన్స్పెక్టర్ జెపి సూపర్నెంట్ జయశ్రీ పోలవరం ఎమ్మెల్యే తండ్రి చెర్రీ కృష్ణయ్య విద్యుత్ శాఖ జే ఈ జె సత్యనారాయణ లు ఉద్యోగ విరమణ చేస్తున్న గోపవరపు రత్తయ్యను ఘనంగా సత్కరించారు. జ్ఞాపికను అందజేశారు. గత ఐదేళ్లలో దెందులూరు మండలంలో మెట్ట గ్రామాల్లో పట్టుపురుగుల పెంపకం ప్రోత్సాహం రైతులకు అవగాహన యూనిట్ల స్థాపనకు అధికారిగా కాకుండా సొంత పనిలా విధులు నిర్వహించిన రత్తయ్య సేవలను సెరికల్చర్ డిపార్ట్మెంట్ సాగుచేసిన రైతులు మెట్ట ప్రాంత ప్రజలు ఎన్నటికీ మరువరన్నారు. పట్టుపురుగుల రైతులు ప్రజాప్రతినిధులు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ కు ప్రభుత్వం నుంచి మంజూరు అయినా అన్ని పత్రాలను టెక్నికల్ అసిస్టెంట్ అత్తయ్యకు జిల్లా అధికారులు అందజేశారు. అనంతరం టెక్నికల్ అసిస్టెంట్ రత్తయ్య మాట్లాడుతూ తన విధి నిర్వహణలో ప్రోత్సహించిన అధికారులు ఎస్ ఓ లు సచివాలయ ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు జిల్లా కార్యాలయ సిబ్బంది సహకరించిన రైతులు ప్రజాప్రతినిధులు ప్రజలకు అందరికీ తాను రుణపడి ఉంటాను అన్నారు. కుటుంబ సభ్యులు గణ సన్మానం ఉద్యోగ విరమణ చేసిన టెక్నికల్ అసిస్టెంట్ రత్తయ్యను బావమరుదులు పి శ్రీను పి సూర్యనారాయణ అల్లుడు కూతురు జి లలిత శివశంకర ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.



## తమిళనాడులో బాపట్ల వాసి మృతి




**బాపట్ల - నవభూమి :** అడవి ఏనుగు దాడిలో బాపట్ల జిల్లా బాపట్ల పట్టణంలో డియ్యంపల్లి కీ చెందిన పెర్లి బుజ్జి, సువర్ణ రాజ్ మృతి. ఈ సంఘటన తమిళనాడు రాష్ట్ర ఉతకై ఊరిలో చోటుచేసుకుంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గంజాయి నిర్మూలనకు భారీ కార్డెన్ సెర్చ్ ఆపరేషన్



**మాడుగుల ఆగస్టు 31 నవభూమి:** నియోజక వర్గం లోని చీడికాడ మండలం బైలపూడి గ్రామం లో అనకాపల్లి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ శ్రావణి ఆధ్వర్యం లో గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులు కార్డెన్%డ%సెర్చ్ ఆపరేషన్ శనివారం నిర్వహించారు. ఈ సెర్చ్ ఆపరేషన్ గంజాయి అక్రమ రవాణ , చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు ఆమె తెలిపారు. ఈ ఆపరేషన్ లో రికార్డ్ లేని 13 మోటార్ సైకిల్స్ , 1 ఆటో , 2 కార్లు స్వాదీనం చేసుకున్నారు. బైలపూడి గ్రామం లో గంజాయి కేసుల్లో 38 సస్పెక్ట్ షీట్ హోల్డర్లు,92 మంది నిందితులు ఉన్నారని వారిపై కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారని చెప్పారు. గత ఏడాది కాలం లో 11 మందికి 10 ఏళ్ల జైలు శిక్ష , లక్ష రూపాయలు జరిమానా విధించబడిందని అన్నారు. అలాగే ఇద్దరిపై ఫైనాన్సియల్ ఇన్వెస్టిగేషన్ చేపట్టబడిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో కె. కోటపాడు సీఐ పైడపు నాయుడు , చీడికాడ ఎస్ఐ బి. సతీష్ ,15 మంది ఎస్సైలు,100 మంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాధురి, రత్న కాలేజీ సంస్థల అధినేత ప్రేమ్ కుమార్ జన్మదిన వేడుకలు



**దెందులూరు ఆగస్టు 31 నవభూమి :** పాఠశాలలు హైస్కూల్ కాలేజీల విద్యాసంస్థలను వ్యాపారంగా కాకుండా సేవా భావంతో ఎంతో నాణ్యతతో క్రమశిక్షణ కలిగిన ఉపాధ్యాయులతో అతి తక్కువ పేదలకు సైతం నాణ్యమైన విద్య అందించే విధంగా భీమడోలు మండలం తో పాటు ఏలూరు జిల్లా వ్యాప్తంగా విద్యా సేవలందిస్తున్న శ్రీ మాధురి, జూనియర్ కాలేజీ, రత్నా జూనియర్ కాలేజ్, శ్రీ మాధురి ఒకేషనల్ కాలేజీలు,స్కూలు అధినేత కే ప్రేమ్ కుమార్ జన్మదిన వేడుకలు భీమడోలు ల్లో అత్యంత ఘనంగా వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు రాజకీయ ప్రముఖులు శ్రీ మాధురి విద్యాసంస్థల అధినేత కే ప్రేమ్ కుమార్ కు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రాజకీయ విద్య వైద్య రంగాలకు చెందిన ప్రముఖులు శ్రీ మాధురి విద్యాసంస్థల అధినేత కే ప్రేమ్ కుమార్ కు బొకేలను అందించి శాలువాలు కప్పి జ్ఞాపికలను అందజేసి ప్రేమ్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా గ్రంథాలయంలో వ్యు లవ్ రీడింగ్

**అనంతపురం ఆగస్టు 31 నవభూమి:** జాయింట్ కలెక్టర్ పర్సనల్ గ్రంథాలయ సంస్థ ఇంచార్జ్ శివ నారాయణ శర్మ జిల్లా గ్రంథాలయ సంస్థ అనంతపురం జిల్లా వారు, పి. రమ జిల్లా గ్రంథాలయ సంస్థ అనంతపురం వారి అధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం అనంతపురం నందు 31-08-25 న ఆదివారం ఉదయం 10 గంటలకు వ్యు లవ్ రీడింగ్ అనే కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో శిక్షకులు డాక్టర్ అంకె రామలింగయ్య రిటైర్డ్ ఉపాధ్యాయుడు శ్రీరాములు , రిసోర్స్ పర్సన్ మహేష్ పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థుల చేత పుస్తక పఠనం చేయించి, కథలు చెప్పించి పుస్తక విశ్లేషణ చేసి వీరిలో జ్ఞాపకశక్తిని పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడినది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ పి. కమ్మన్న,డి. గోవిందు సహాయ గ్రంథాలయ అధికారి, హేమమాలిని, ఇందిరమ్మ, ముత్యాలమ్మ, శిరీష కుమారి ఉజ్జనేశ్వరి మొదలగు వారు పాల్గొన్నారు.





### నేడు కలెక్టరేట్‌లో

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

- జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం, ఆగస్టు 31 నవభూమి:** సెప్టెంబర్ 01వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్‌కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్‌గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి :మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి %వీవవనెశీయి.ఎ.ఖజా.స్త్రశీజ.అఅ% (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

### ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

**ఉప్పలగుప్తం (నవభూమి):** ఉప్పలగుప్తం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గంలో పలుచోట్లా సేవా కార్యక్రమాలు ఈరోజు ఉప్పలగుప్తం మండలం పేరాయిచెరువు గ్రామంలో, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో దామోదర్ సంజీవయ్య పేరిట కిమ్స్ హాస్పిటల్ శ్రీ కె వి వి సత్యనారాయణ అలియాస్ చైతన్య రాజువారిసౌజన్యంతో తో చిక్కంవెంకటకృష్ణ ఆధ్వర్యంలో ఈరోజు ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు. డా. బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆముడా చైర్మన్ అల్లాడి సోంబాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్లరమణబాబు, జనసేన నాయకులు చిక్కం భీముడు, దేశంశెట్టి లక్ష్మీనారాయణ, డిసీ చైర్మన్ దంగేటి చిట్టిబాబు, సొసైటీ ప్రెసిడెంట్ చిక్కం ఉమేష్, పెయ్యాల దుర్గారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ల సతీష్,గునిశెట్టి చినబాబు పడాల నానాజీ. సర్పంచ్ నల్ల వెంకటేశ్వరరావు, సర్పంచ్ చిక్కం పెదబాబు, మండల పార్టీ అధ్యక్షులు అరిగెల నానాజీ,ఎంపీటీసీ తాళ్ళ లలితా రవి,నల్లా పవన్,రమేష్ మారిశెట్టి చిక్కం కాసు, నాగులపల్లి రాజు రవణంమధు, మధుర నరసింమూర్తి, చిక్కాల సతీష్, రైతు నాయకులు చిక్కం పెద్దబ్బులు, ,మధు గండి స్వామి, మధుర ప్రతాప్ ,మోటూరి కిరణ్ అర్లపల్లి దుర్గ, మధుర సత్యనారాయణ, మధుర శ్రీను, సలాదినాగరాజు సలాదిగణపతి గని శెట్టి లలితా శ్రీనివాస్, పెమ్మిరెడ్డి సత్యనారాయణ, గొల్ల కోటి వెంకటేష్ ఆకేటి వెంకన్న , , గుమ్మళ్ళ తాతకాపు, చట్ల మంగ తాయారు , వంగలపూడి నరసింహమూర్తి, చెట్ల మంగతాయారు ,దంగేటిబేబీ, కోడి శివ,వరసాల రమణ, సొసైటీ డైరెక్టర్లు దున్నలఆదిబాబు, బిక్కున ఏసు, సలాది తాతారావు, పేయ్యల చిట్టిబాబు, కుంచె రాజేష్ , బూత్ కన్వీనర్ గేద్దం జాను,విద్య కమిటీ చైర్మన్ జనిపల్లి ప్రవీణ్ కుమార్, విరామహిళలు, జనసేన, మరియు ఎన్డీఏ కూటమి నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు





### పల్లె ఉమా వర్ధంతికి విచ్చేసిన

## ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు

- పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం
- మీరు ఇచ్చిన ధైర్యం మీరు చూపిన అభిమానం ఎనలేనిది
- అది ఎన్నడూ మా కుటుంబం మరువదు



**అనంతపురం ఆగస్ట్ 31 నవభూమి:**మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి కీ శే.పల్లె ఉమా 7వ వర్ధంతి కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ పల్లె కుటుంబ సభ్యులు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మెన్ పల్లె వెంకటకృష్ణకిశోర్ రెడ్డి లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. (శనివారం)రాప్తాడు మండలం ప్రసన్నాయన పల్లి సమీపంలోని పల్లె వ్యవసాయ క్షేత్రంలో జరిగిన పల్లె ఉమా వర్ధంతి కార్యక్రమానికి విచ్చేసిన అనంతపురం ,శ్రీసత్యసాయి ఉమ్మడి జిల్లాలకు సంబంధించిన ఎమ్మెల్యేలు ఎంపీ తో పాటు,మాజీ ప్రజా ప్రతినిధులు ,ప్రముఖులు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు వైద్యులు ,ప్రభుత్వ అధికారులు ,స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు ముఖ్యంగా మా మా కుటుంబం పై ఎంతో నమ్మకం ,విశ్వాసం ,అభిమానంతో ఈ వర్ధంతికి వేలాదిగా తరలివచ్చిన పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా పల్లె కుటుంబం రుణపడి ఉంటామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పల్లె సింధూర రెడ్డి, పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి తెలిపారు. నిన్నటి రోజున పల్లె ఉమా చనిపోయిన దినం మా కుటుంబానికి ఒక చీకటి రోజు అయినప్పటికీ ఇది మా హృదయంలో ఎంతో బాధిస్తున్నప్పటికీ ,అన్ని పనులు వదులుకొని ఈ వర్ధంతి కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన మరి ముఖ్యంగా పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు చూపిన అభిమానం ,ప్రేమ, ఆప్యాయతలు ఆ బాధను మాకు తెలియకుండా చేశాయానీ భావిస్తున్నాము. దీంతో భవిష్యత్ లో పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల కోసం మా కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,మా కుటుంబానికి మీరు ఇచ్చిన ధైర్యం ,మరువలేనిదన్నారు. మా ప్రాణం ఉన్నంతవరకు ఈ ప్రాంత ప్రజలకు పదవి ఉన్నా లేకపోయినా సేవలు అందిస్తామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మరోసారి పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తామని అందుకు సహాయ సహకారాలు అందించిన కూటమి పార్టీల నాయకులకు కార్యకర్తలకు మరి ముఖ్యంగా మాకు అన్ని విధాలుగా కష్టసుఖాల్లో అండగా నిలిచి మా విజయాల్లో మాకు వెన్నెముకగా నిలుస్తున్న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ పల్లె కుటుంబం తరపున మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ప్రతి ఒకరికి ధన్యవాదాలు తెలిపారు.



## కంది'పోయింది'

**మద్దికెర, నవభూమి :** భారీ వర్షాల ప్రభావంతో కంది పంట పూర్తిగా దెబ్బతినడంతో రైతులు లబోదిబోమంటు న్నారు. మండలంలోని 11 గ్రామాల్లో 12 వేల ఎకరాల్లో ఈ ఖరీఫలో కంది పంటను సాగు చేశారు. ముంచిన వర్షం.. మొదట్లో పంట ఆశాజనకంగా ఉండటం, మొక్కలు ఏపుగా పెరగడంతో రైతులు సంతోషించారు. అయితే పది రోజుల పాటు ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో పంట పూర్తిగా దెబ్బతిన్నాయి. ఎకరాకు రూ. 25వేల పెట్టుబడి.. కంది సాగుకు ఇప్పటికే ఎకరాకు రూ. 25వేల వరకు పెట్టుబడి పెట్టినట్లు రెతులు అంటున్నారు. ఈ ఏడాది ముందస్తు వర్షాలు కురవడంతో ఎంతో ఆశతో పంటలు సాగు చేశామని, దురదృష్టవశాత్తు పంట చేతికొస్తున్న సమయంలో పూర్తిగా దెబ్బతిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మందులు వాడినా ఫలితం లేదు.. కంది పంటను కాపాడుకోవడానికి క్రిమిసంహారక మందులు, ఎరువులు వాడామని అయినా కోలుకోలేదని రైతులు వాపోతున్నారు. నల్లరేగడి పొలాలు కావడతో తేమ ప్రభావంతో పంట ఎండిపోయిందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. రూ. లక్ష పెట్టుబడి పెట్టా నాలుగెకరాల్లో కంది సాగుచేశా. ఎకరాకు రూ. 25వేల చొప్పున రూ. లక్ష పెట్టుబడి పెట్టాను. వర్షం దెబ్బకు పంట దెబ్బతింది, ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలి. - యుగంధర్, అగ్రహారం ఎరువులు పిచికారీ చేయాలి కంది మొక్కలు దెబ్బతిని ఉంటే 13045 రకం ఎరువును ఎకరాకు కిలో చొప్పున పిచికారీ చేయాలి. పంట దెబ్బతిన్న రైతులు సంప్రదిస్తే పంటను కాపాడుకునేందుకు సూచనలు, సలహాలు ఇస్తాం.



## ఆచారాలు సంప్రదాయాలను కొనసాగిస్తున్న దెందులూరు, ఉండ్రాజవరం గ్రామస్తులు









**దెందులూరు ఆగష్టు 31 నవభూమి** :వారాల పండుగ సందర్భంగా గ్రామాల్లో దేవతల ఉత్సవాలా సందడి నెలకొంది దెందులూరు మండలం లో ఉండ్రాజవరం, కొవ్వలి, గొప్పన్నపాలెం, దెందులూరు గ్రామాలలో వారాల పండుగ సంబరాలు అంబరాన్ని అంటాయి సాక్షాత్తు దేవతలు దిగివచ్చినట్టుగా పలు గ్రామాలు అమ్మవారి సంబరాన్ని అంగరంగా వైభవంగా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను చేశారు. అమ్మవార్లకు, పసుపు, కుంకుమ, నైవేద్యలతో గ్రామస్తులందరు కుల, మత, వర్గ బేధాలు లేకుండా, అతీతంగా కుటుంబ సభ్యులతో కలసి సంప్రదాయ బద్దంగా పూజలు నిర్వహించారు. అనంతరం డప్పు వాయిద్యాలు, బ్యాండు సన్నాయిలతో వందలాది భక్తులతో దెందులూరు మండలం పోతునూరు శివారు ఉండరాజవరం గ్రామంలో మారు మోగిపోయింది. ఈ నేపథ్యంలో దెందులూరు గ్రామ పంచాయతీ లో బస్టాండ్, బేకరీ పక్కన కొలువై వున్నా మద్ది రావమ్మా, పోతురాజు బాబు అమ్మవార్ల సంబరాలు గత మూడు వారములుగా మేళతాలములతో అంగరంగ వైభావంఘా వీది వీధినా గ్రామం అంత అమ్మవారి ఊరేగింపు జరిపారు. ఈ నెల ఆఖరి వారం కావడంతో పలు గ్రామాలలో అగ్నిగుండం ఏర్పాటు చేసారు. అగ్ని గుండం ప్రారంభించే ముందు చల్లాలమ్మా అమ్మవారిని స్వాగతిస్తూ చల్ల కుండని తీసుకొస్తూ అగ్ని గుండం తొక్కిన భక్తులు, మొక్కుబడులను చెల్లించారు. ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## వినాయకునికి దెందులూరు బ్యాంక్ అధ్యక్షులు కొండయ్య చౌదరి, భూలక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు



**దెందులూరు ఆగష్టు 31 నవభూమి :** వినాయక సందర్భంగా గణపతి స్వామి వారికి పలు గ్రామాల్లో ఘనంగా పూజలు నిర్వహించారు. దెందులూరు గ్రామంలోని ముద్దాపురం వారి వీధి, గీతా మందిరం ఆలయంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయకునికి ఉత్సవాలు ముగింపు సందర్భంగా దెందులూరు సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు గారపాటి కొండయ్య చౌదరి శ్రీమతి భూలక్ష్మి దంపతులు , కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఇప్పిలి వెంకటేశ్వరరావు యాదవ్, గ్రామస్తులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దెందులూరులో మద్ది రావమ్మ పండుగ

**దెందులూరు ఆగష్టు 31 నవభూమి :** దెందులూరు గ్రామంలో లిమద్ది రావమ్మలి సంబరాలు గత మూడు వారములుగా మేళతాళములతో, అంగరంగ వైభవముగా వీధి వీధినా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో మూడవ వారం సందర్భంగా లిఅగ్నిగుండంలి ఏర్పాటు చేశారు. అగ్నిగుండం ప్రారంభించేముందు లిచల్లాలమ్మలి అమ్మవారిని స్వాగతిస్తూ లిచల్ల కుండనిలి ని తీసుకొచ్చి అగ్నిగుండం తొక్కిన శుభ సందర్భం ఒక భక్తులు పెద్ద ఎత్తున ఈ అగ్నిగుండ మహోత్సవంలో పాల్గొన్నారు. దెందులూరు గ్రామం నుండి వందలాది మంద మహిళలు ఈ సంబరాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం పలువురు మహిళలు నిప్పులు గుండం తొక్కారు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



నవభూమి
www.navabhoomi.in
6 | విజయవాడ | సోమవారం | 01 సెప్టెంబర్ 2025

# సెప్టెంబర్ 1న అర్హులైన వారందరికీ పెన్షన్లు పంపిణీ చేయండి



**అనంతపురం ఆగస్టు 31నవభూమి బ్యూరో:** అర్హులైన వారందరికీ సెప్టెంబర్ 1న పెన్షన్లు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీ సత్యసాయి జిల్లాలో ఆగస్టు నెలకు గాను 2,64,384 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.115.68 కోట్లు పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పంపిణీ రేపటి నుండి రెండు రోజులపాటు 544 గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలో జరగనుంది అని వివరించారు.వివిధ కారణాల వలన అర్హత కోల్పోయిన 7,163 మందికి నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ అనర్హులైన వారందరికీ ప్రభుత్వం మండల పరిషత్ అభివృద్ధి అధికారి / మునిసిపల్ కమిషనర్ వారి లాగిన్ ద్వారా ఆగస్టు 31వ తేదీ వరకు అప్పీల్ చేసుకునే అవకాశం కల్పించిందని తెలిపారు.అప్పీల్ చేసిన వారందరికీ సెప్టెంబర్ 1 మరియు 2 తేదీలలో యథాతథంగా పెన్షన్లు పంపిణీ చేయబడతాయన్నారు. అలాగే అప్పీల్ చేసుకున్నవారు తప్పనిసరిగా సెప్టెంబర్ నెలలో నిర్వహించబడే రీ-అసెస్మెంట్ క్యాంపులకు హాజరు కావలసి ఉంటుందని తెలిపారు. సమీప జిల్లా ఆసుపత్రి/ఏరియా ఆసుపత్రిలో వైద్యులచే పునఃపరిశీలన జరిపించుకోవాలి. అందులో 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వికలాంగత ధృవీకరించబడినవారు వికలాంగుల పెన్షన్ పొందడానికి అర్హులవుతారని కలెక్టర్ వెల్లడించారు.మండల/మున్సిపల్ ప్రత్యేకాధికారులు పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని సమగ్రంగా పర్యవేక్షించి, ప్రతి అర్హుడికి పింఛను అందేలా చర్యలు తీసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో ఆదేశించారు.

## గాలాయగూడెంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమజ్జనం కార్యక్రమం





**దెందులూరు ఆగస్టు 31 నవభూమి :** వినాయక చవితి సందర్భంగా దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామంలో గ్రామ వినాయక చవితి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చవితి నిమజ్జనం సందర్భంగా గాలాయగూడెం కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా కనుల పండుగ జరిగాయి. శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయ కమిటీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వినాయకుడు ఊరేగింపు లడ్డు వేలం పాట కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున వినాయకుని నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భాజపా నాయకుడు,గాలాయగూడెం సహకార బ్యాంకు డైరెక్టర్ మండూరి బుజ్జి గోపాల్ ఆధ్వర్యంలో చవితి వేడుకలు



**దెందులూరు ఆగస్టు 31 నవభూమి :** సానిగుడెం- గాలాయిగూడెం గ్రామ పరిధిలోని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గాలాయగూడెం సహకార సంఘం బ్యాంకు డైరెక్టర్ మండూరి బుజ్జి గోపాల్ నివాసం వద్ద వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయకుని నిమజ్జనా కార్యక్రమం వైభవంగా జరిగింది గణపతి స్వామి వారిని చిన్నారులు భక్తులు దర్శించుకున్నారు. కాలాయగూడెం సహకార సంఘం బ్యాంక్ సొసైటీ డైరెక్టర్ మండూరి బుజ్జి గోపాల్ దంపతులు గణనాథునకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

## రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పెన్షన్లు విడుదల చేయాలి: దళిత సేన విజ్ఞప్తి



**దెందులూరు ఆగస్టు 31 నవభూమి :** తాడేపల్లిగూడెం పట్టణంలో దళిత సేన పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు చీలిమోహనరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన వారికి వృద్ధాప్య పెన్షన్ , వికలాంగు పెన్షన్ వితంతు పెన్షన్ డప్పు కళాకారుల పెన్షన్ చర్మకారుల పెన్షన్ లను మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి విజ్ఞప్తి చేశారు బడుగు బలహీన వర్గాల వారు యొక్క ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా సంక్షేమ పెన్షన్లను విడుదల చేయుటకు చొరవ తీసుకోవాలని రవి ప్రకాష్ విజ్ఞప్తి చేశారు అదేవిధంగా ఇటీవల తొలగించబడిన వికలాంగు పెన్షన్లలో అర్హులైన వారికి వికలాంగు పెన్షన్లను తిరిగి పునరుద్ధరించాలని రవి ప్రకాష్ విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో తాడేపల్లిగూడెం మండల దళిత సేన ఇంచార్జ్ కిలాడి రవి తాడేపల్లిగూడెం మండల దళిత సేన కార్యదర్శి మార్లపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రాష్ట్ర భాజపా అధ్యక్షుడు పాదయాత్ర విజయవంతం చేయండి

**దెందులూరు ఆగస్టు 31 నవభూమి :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవన్ ఈనెల మూడవ తేదీన ఏలూరులో పాదయాత్ర చేను నేపథ్యంలో దెందులూరు మండలం నుండి పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి రావాలని దెందులూరు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు చీకటి లక్ష్మీ ప్రసన్న బాబు చౌదరి తెలిపారు. మండలంలోని గాలాయగూడెం గ్రామంలో భారతీయ జనతా పార్టీ నాయకుడు గాలయగూడెం సహకార సంఘం బ్యాంకు డైరెక్టర్ మండూరి బుజ్జి గోపాల్ ను కలిసి కార్యక్రమం పై చర్చించారు. సెప్టెంబర్ మూడో తారీకు జరిగే రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ పివిఎన్ మాధవ్ పర్యటనను విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు దెందులూరు మండలంలోని బిజెపి నాయకులను కలవడం జరిగిందని దెందులూరు మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు లక్ష్మీప్రసన్న ప్రభు చౌదరి కోరారు





# ఆర్థిక బలంతో...అక్రమ మార్గం

- ప్రభుత్వ పొలాన్ని కబ్జా చేసి సెటిల్మెంట్ పట్టా పొలానికి దారి ఇవ్వని వైనం
- నీరుగారుతున్న భూ కబ్జాల నిరోధక ప్రత్యేక చట్టం
- రెవిన్యూ పెద్దలు దృష్టి సారించాలని విజ్ఞప్తి



**మర్రిపాడు. (నవభూమి)న్యూస్:** ఖాళీ భూములు కనిపిస్తే అంగబలం, ఆర్థిక, రాజకీయ బలం ఉన్నోళ్లు విలువైన ప్రభుత్వ భూములు కాజేస్తున్నారు.తాజాగా మర్రిపాడు మండలంలోని చుంచులూరు రెవెన్యూ పరిధిలో కొత్తపల్లి పాత రోడ్డు ఆనుకొని తారురోడ్డు పక్కనే ఉన్న సర్వేనంబరు39మరియు 41లోనివిలువైన ప్రభుత్వ భూమి ఉంది. ఇక్కడ ఎకరం భూమిరూ.5 లక్షలపైమాటే. చుంచులూరు గ్రామానికి చెందిన రాజకీయ పలుకుబడి ఉన్న ఓ వ్యక్తి ఈ భూమికి పక్కనే కొంత భూమిని అసైన్ మెంట్ పట్టా చేశాడు. తాజాగా దాని పక్కనే ఉన్న సుమారు 2ఎకరాలు ప్రభుత్వ భూమిని కబ్జా చేసిజేసీబీలతోముళ్లచెట్లు తొలగించి , భూమిని చదును చేసి జామయిల్ చెట్లను నాటాడు. ఈ విషయం తెలిసిన పక్కనే ఉన్న 42సర్వే నంబర్ పట్టాదారు యాభై సంవత్సరాలు హక్కు అనుభవం కలిగిన రిజిస్టర్ పొలానికి దారి లేకుండా చేయడం అన్యాయం అని రెవిన్యూ తహసీల్దార్ ను, ఆశ్రయించారు మర్రిపాడు లో జరిగిన స్పెషల్ గ్రీవెన్స్ లో ఆర్డీఓ కు అర్జీని సమర్పించారు మూడు రోజులు సర్వేయర్ల తో సర్వే చేయించిన తహసీల్దార్ పక్కా రిపోర్ట్ తో స్వయంగా ఆ భూమిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి అది ప్రభుత్వ భూమిగా నిర్ధారించి 42 సర్వే నంబర్ గల సెటిల్మెంట్ భూమికి ప్రభుత్వ పొలంలో 20 అడుగుల దారిని కొలిచి సదరు రైతుకు ఇచ్చారు కాని అక్రమణలకు అలవాటు పడిన కబ్జా దారులు అధికార పార్టీ కి చెందిన నాయకుల అండ దండలతో రెచ్చిపోతు ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూ తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ ఆదేశాలను దిక్కరిస్తూ దారి ఇక్కడ లేదని అడ్డుకున్నారు. ధన బలం అంగబలం స్థానిక అధికార పార్టీ నేతల సహకారం లేకుండా అతను ఇంత సాహసం చేయగలడా అనే అనుమానాలువ్యక్తమవుతున్నాయి. ఆ వ్యక్తి తనకు ఉన్న భూమితో పాటు పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని కూడా ఎలాంటి పత్రాలు లేకుండా ఆక్రమించడం చెట్లు నాటి పక్క పొలానికి దారి లేకుండా చెయడం అన్యాయం అని గ్రామస్తులు మండిపడ్డారు. ఎవరైనా ఎదుటివారి భూములను ఆక్రమిస్తే యాంటీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు చట్టం నుంచి తప్పించుకోలేరని ప్రస్తుత పాలనా ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్న క్షేత్ర స్థాయిలో అమలు జరగక నీరుగారిపోతుందని ప్రభుత్వ స్థలాలనుఆక్రమించుకోవడంలోనే ప్రజలకు అర్థమౌతుందని కొందరువిమర్శిస్తున్నారు.సమర్థ పాలన సాగిస్తున్నఆత్మకూరు రెవిన్యూ డివిజనల్ అధికారి ఈ విషయం పై స్పందించి యాభై ఏండ్లు నుంచి సాగులో ఉన్న పొలానికి ప్రక్కనే ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి దారిలేకుండా చేసిన పొలాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించి పొలంలో వ్యవసాయ కార్యకలాపాలు ఎంత ముఖ్యమో,రైతు బిడ్డగా ఆ క్షేత్రానికి ప్రాప్యత అంతే ముఖ్యం అని గుర్తించి కౌలు చట్టంలోని సెక్షన్ 251 కు జీవం పోసి భూ కబ్జాల నిరోధానికి ప్రత్యేక చట్టం నీరుగారకుండా చుంచులూరు రెవిన్యూ 42 సర్వే నంబర్ పొలానికి దారి అనుమతిస్తారని ఆత్మకూరు రెవిన్యూ డివిజనల్ అధికారి వారినిగ్రామస్తులుకోరుతున్నారు.

### ఎమ్మెల్సీగా గెలిచి చరిత్ర సృష్టించిన
# మా నాయకుడు 'పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి'

- కావ్య కృష్ణారెడ్డి విమర్శలు ఆపి..అభివృద్ధి, సంక్షేమపై దృష్టి పెట్టండి
- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పేర్నెటి కోటేశ్వర రెడ్డి



**నెల్లూరు,ఆగస్టు 31,(నవభూమి)::** తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గెలుపొంది.. చరిత్ర సృష్టించారని,అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గం ఇంచార్జ్ గా పదవి చేపట్టినప్పటి నుంచి.. ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి.. ప్రజా సమస్యలపై గళం విప్పుతూ.. తక్కువ సమయంలోనే నెల్లూరు నగర నియోజకవర్గం ప్రజల గుండెల్లో స్థానాన్ని సంపాదించుకున్న ఏకైక నాయకుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అని.. ఈ విషయాన్ని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గుర్తు పెట్టుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పేర్నెటి కోటేశ్వరరెడ్డి తెలియజేశారు.నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పేర్నెటి కోటేశ్వర రెడ్డి. పాత్రికేయ సమావేశం నిర్వహించి మాట్లాడారు. కావలిలో జరుగుతున్న అక్రమ మైనింగ్ ను వెలుగులోకి తీసుకొచ్చేందుకు.. కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రయత్నిస్తే అది నేరం అన్నట్లు గా ఈరోజు మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పై కూటమి ప్రభుత్వం 307, ఎస్సీ,ఎస్టీ అక్రమ కేసులు నమోదు చేయడం దుర్మార్గం అన్నారు.ఈ విషయం తెలుసుకొని మా నాయకులు కాకాణి గోవర్ధన్ రెడ్డి,ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కార్యకర్తల్లో మనో ధైర్యం నింపేందుకు కావలి వచ్చి.. అక్రమ మైనింగ్ పై మీడియాతో మాట్లాడితే.. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి ఎక్కడలేని ఆగ్రహం కలిగిందన్నారు.కావలి వెళ్ళి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి అండగా నిలబడాలని వైఎస్ఆర్సిపి ప్రయత్నిస్తే ఎక్కడికక్కడ పోలీసులు వైఎస్ఆర్సిపి నేతలను గృహనిర్బంధం చేసి అడ్డుకున్నారని ధ్వజమెత్తారు.తమ నాయకులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిపై ఈ మధ్య ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అవాకులు చావాకులు పేలుతున్నారని, చంద్రశేఖర్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత కావ్య కృష్ణారెడ్డికి లేదన్నారు.టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్లు.. ఓట్లు వేస్తే చంద్రశేఖర్ రెడ్డి ఎమ్మెల్సీ అయ్యారని కావ్య కృష్ణారెడ్డి వ్యాఖ్యానించడం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనం అన్నారు. ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఒక ఉపాధ్యాయుల సమస్యలే కాకుండా రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కార దిశగా శాసన మండలిలో తన వాణి వినిపించారని తెలిపారు.ఈరోజు కూటమి ప్రభుత్వంలో చేస్తున్న అన్యాయాలు అక్రమాలు, ఆకృత్యాలను పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రశ్నిస్తున్నరనే ఒకే ఒక కారణంతో పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిపై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని మండిపడ్డారు.వైసీపీ నేతలు కావలిలో ప్రెస్ మీట్ పెట్టి.. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చేస్తున్న అక్రమాలను మీడియా ముఖంగా చెబితే.. వాటికి సమాధానం చెప్పకుండా పారిపోయారని ఆరోపించారు.నిన్నటి రోజున కావ్య కృష్ణారెడ్డి ప్రెస్ మీట్ పెట్టి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి విద్యాసంస్థలపై అర్థంపర్థం లేని విమర్శలు చేశారని మండిపడ్డారు.అలాగే చంద్రశేఖర్ రెడ్డి విద్యాసంస్థల్లో,అత్యాచారాలు, హత్యలు జరిగాయని కావ్య కృష్ణారెడ్డి మాట్లాడడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు.27 సంవత్సరాలుగా ఎలాంటి చిన్న పొరపాటు కూడా లేకుండా కృష్ణ చైతన్య విద్యాసంస్థలను దిగ్విజయంగా నడుపుతున్న.. కృష్ణచైతన్య విద్యాసంస్థల్లో అతి తక్కువ ఫీజుతో విద్యార్థులకు విద్యను అందించడమే కాకుండా.. కొంతమంది పేద విద్యార్థులకు కూడా.. ఉచితంగా విద్యనందిస్తున్న సంస్థ కృష్ణ చైతన్య విద్యాసంస్థ అని అన్నారు.అలాంటి కృష్ణ చైతన్య విద్యా సంస్థల పైన ఇష్టరాజ్యాంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి వ్యాఖ్యలు చేయడాన్ని విద్యార్థులు కూడా అసహ్యించుకుంటున్నారని అన్నారు. కావ్య కృష్ణారెడ్డిలో నిజాయితీ ఉంటే అన్నవరం క్వారీ అవినీతి.. ఆరోపణలు నివృత్తి చేసేలా... రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.అంతేకానీ గుడ్డ కాల్చి మొఖాన వేసినట్టు లేనిపోని చౌకబారు ఆరోపణలు చేయడం సరికాదన్నారు.ప్రస్తుతం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నిర్వహిస్తున్న క్వారీకి సంబంధించి ఆ పంచాయతీకి పన్నులు చెల్లిస్తున్నారో.. లేదో.. ఒకసారి లెక్కలు బయట పెట్టాలని విమర్శించారు. కావ్య కృష్ణారెడ్డి క్వారీల్లో అక్రమ బ్లాస్టింగ్ లు జరిగి చుట్టుపక్కల గ్రామాల ప్రజలుఅందరూ.. భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. కావలిలో జరిగిన మనీ స్కామ్ లో 95 కోట్లు చేతులు మారాయని, వైఎస్ఆర్ సీపీ చెబుతుంటే ఇప్పటివరకు దానికి సమాధానం చెప్పలేదన్నారు.వీటన్నిటికీ కమిటీని వేసి విచారణ జరిపించి కావ్య కృష్ణారెడ్డి నిజాయితీ నిరూపించుకునే.. ధైర్యం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి ఉందా అని ప్రశ్నించారు.అవన్నీ వదిలేసి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అక్రమాల గురించి ప్రశ్నించిన వైసిపి నాయకులపై ఎదురు దాడి చేయడం సరికాదన్నారు.ఇకనైనా ఈ చౌకబారు మాటలకు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి స్వస్తి పలికి.. కావలి నియోజకవర్గం ప్రజల సమస్యల,సంక్షేమం అభివృద్ధి పై దృష్టి సారించాలని హితవుపలికారు.

### మాజీ సైనికులు దొమ్మేటి సత్యనారాయణ
# దంపతులకు షష్టిపూర్తి మహోత్సవం

- రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు



**బాపట్ల - నవభూమి :** మాజీ సైనికులు దొమ్మేటి సత్యనారాయణ దంపతులకు షష్టిపూర్తి మహోత్సవ , ఎస్బిఐ ఉద్యోగ విరమణ శు భాకాంక్షలు. రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు. ఏలూరు జిల్లా జంగారెడ్డి గూడెం లోని అన్నపూర్ణ రెసిడెన్సీ లో జరిగిన మాజీ సైనికుడు దొమ్మేటి సత్యనారాయణ దంపతుల షష్టి పూర్తి మహోత్సవ కార్యక్రమంలో స్టేట్ కమిటీ సభ్యులతో కలిసి పాల్గొని, స్టేట్ బ్యాంక్ ఉద్యోగ విరమణ , షష్టి పూర్తి మహోత్సవ శుభా కాంక్షలు తెలియ జేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర మాట్లాడుతూ, నీతి నిజాయితీ లకు మారుపేరుగా మాజీ సైనికులు దొమ్మేటి సత్యనారాయణ నిలబడటం గర్వకారణం అని కొనియాడారు. దొమ్మేటి సత్యనారాయణ మంచి తనంతో రాష్ట్రంలో మొదటి సారి ఎన్నికల ద్వారా నూతనంగా ఏర్పడిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం కమిటీలో ప్రత్యేక స్థానమైన అకౌంట్స్ నామినేటెడ్ కోశాధికారిగా నియమింపబడ్డారు అని తెలియ జేశారు.మిలిటరీలో దిగ్విజయంగా దేశానికి సేవలు అందించిన తరువాత స్టేట్ బ్యాంక్ ఉద్యోగిగా కూడా రిటైర్మెంట్ తీసుకోవటం సంతోష దాయకం అని కొనియాడారు. తన శేష జీవితం మొత్తం కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో గడపాలి అని రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు ఆకాంక్షించి షష్టి పూర్తి మహోత్సవ శుభా కాంక్షలు కూడా తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటి ప్రధాన కార్యదర్శి డాక్టర్ సూరెడ్డి శివకుమార్, కోశాధికారి కె ఉమామహేశ్వరరావు, టెక్నికల్ ఇంచార్జి అడపా శంకర్, బాపట్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, సీనియర్ మాజీ సైనికులు డి వెంకటేశ్వర్లు రుక్మధర రావు మొదలగు మాజీ సైనికులు, దిమ్మేటి వారి బంధు మిత్రులు పాల్గొన్నారు.

## ఆరుద్ర శతజయంతి, రాజశ్రీ 91వ జయంతి సభ



**బాపట్ల, ఆగస్టు 31 (నవభూమి):** బాపట్ల జమేదారుపేటలోని సాహితీ భారతి కార్యాలయంలో ఆరుద్ర శత జయంతి, రాజశ్రీ 91వ జయంతి సభ ఘనంగా జరిగింది. ఈ సభకు సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహవర్మ అధ్యక్షత వహించారు.రావూరి మాట్లాడుతూ %-% "సమగ్ర ఆంధ్ర సాహిత్యం" పేరిట 12 సంపుటాలు వెలువరించి, ఆరుద్ర తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం చేశారు. ఆయన త్వమేవాహం, కూనలమ్మ పదాలు, సినీ వాలి, రాదారి బంగళా వంటి రచనలతో తెలుగు సాహిత్యాన్ని మరింత అందంగా అలంకరించారులి అన్నారు.ప్రజాకవి డా. ఎస్. శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆరుద్ర రచించిన "గాంధి పుట్టిన దేశమా ఇది", "ఎదగటానికెందుకురా తొందరా", "ఊహలు గుసగుసలాడే" వంటి పాటలు సినీ సాహిత్యాన్ని సుసంపన్నం చేశాయని కొనియాడారు.సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ, దాదాపు వెయ్యి సినిమాలకు గీతాలు రాసి "అనువాద చిత్రాల రారాజు"గా ఖ్యాతి పొందిన రాజశ్రీ "కురిసింది వాన నా గుండెలోన, యమునా తీరమున, మధువొలకబోసే ఈ చిలిపి కళ్ళు" వంటి ఎన్నో గీతాలతో తెలుగు ప్రజలను అలరించారని తెలిపారు.ఈ సందర్భంగా ఎం. జాకబ్, మర్రి మాల్యాద్రిరావు, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, కె. కాళిదాసు తదితరులు ఆరుద్ర, రాజశ్రీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఓటు చోరీపై మోడీ రాజీనామా చేయాలి: బిఆర్ గౌస్



**ఒంగోలు,ఆగస్టు 31 (నవభూమి):** గడిచిన లోక్‌సభ, మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో ఈవీఎంల ద్వారా ఓటు చోరీ జరిగిందని ఆరోపిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ వెంటనే రాజీనామా చేయాలని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్. గౌస్ డిమాండ్ చేశారు.ఆయన మాట్లాడుతూ, ప్రతిపక్షాలు ఎన్నోసార్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ ఎన్నికల సంఘం బీజేపీతో కుమ్మక్కై ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని విమర్శించారు. బీహార్లో 'సర్' పేరుతో సుమారు 70 లక్షల ఓట్లను తొలగించారని, ఇదే కుట్రను దేశవ్యాప్తంగా అమలు చేసే యత్నం జరుగుతోందని గౌస్ ఆందోళన వ్యక్తం చేశారు.చిత్తశుద్ధి ఉంటే ప్రధాని మోడీ భేషరతుగా క్షమాపణ చెప్పి, వెంటనే పదవికి రాజీనామా చేయాలని గౌస్ డిమాండ్ చేశారు.

## సమాజంలో అత్యుత్తమ రంగాల్లో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ప్రధానమైనది

**అనంతపురం ఆగస్టు 31 నవభూమి:** సమాజంలో అత్యున్నతమైన రంగాలలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ప్రధానమైనదని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మండలం పెదబల్లి ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆదివారం సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు దాసరి వెంకటేశు కు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ దాదాపు 36 సంవత్సరాలు పాటు ఎంతో అంకితభావంతో విద్యారంగం లో సేవలో అందించిన దాసరి వెంకటేష్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలో రాణించడం ఎంతో అదృష్టం అన్నారు. నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదన్నారు. సమాజానికి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. సమాజం మంచి మార్గంలో నడిపించే శక్తి సమస్యలు ప్రతి ఉపాధ్యాయునికి ఉందని అదే మార్గంలో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు తమ వంతు పాత్రను పోషించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మండలం ఉపాధ్యాయులు కూటమి పార్టీల నాయకులు విజయ్ కుమార్ శ్రీరాం నాయక్ బొమ్మయ్య శ్రీరామ్ రెడ్డి నాగరాజు పుల్లప్ప తదితరులు పాల్గొన్నారు.






# దర్శి నియోజకవర్గ ప్రజల ఆందోళన



**దర్శి, ఆగస్టు 31 (నవభూమి):** ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గంలో మూడు మండలాల విలీనంపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. దర్శి, తాళ్లూరు, ముండ్లమూరు మండలాలను మార్కాపురం జిల్లాలో కలిపే ప్రభుత్వ నిర్ణయంపై స్థానిక ప్రజలు, నాయకులు తీవ్రంగా అభ్యంతరం తెలిపారు. రాష్ట్ర అసంఘటిత కార్మికుల మరియు ఉద్యోగుల కాంగ్రెస్ పార్టీ చైర్మన్, దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త కైపు వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ "చేయి చేయి కలుపుదాం, మన ప్రాంతాన్ని మనమే రక్షించుకుందాం. ప్రభుత్వం ఎవరి సూచనలు తీసుకొని ఈ విధమైన నిర్ణయం తీసుకుందో స్పష్టం చేయాలి" అని డిమాండ్ చేశారు. మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామిపై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆయన "దెబ్బ తగిలినవాళ్లకే నొప్పి విలువ తెలుస్తుంది. సాధారణ ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే రోజంతా పడుతుంటే, మీరెప్పుడు 10 నిమిషాల్లో వచ్చేస్తారు. ఈ బాధ ఎలా అర్థమవుతుంది? అని వెంకట కృష్ణారెడ్డి ప్రశ్నించారు. ప్రజల సమస్యలు ఈ మూడు మండలాలను మార్కాపురం జిల్లాలో కలిపితే రైతులు, కార్మికులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రానికి చిన్న పని కోసం వెళ్ళినా రోజంతా సమయం వృథా అవుతుందని పేర్కొన్నారు. ప్రజా ఉద్యమానికి పిలుపు గ్రామాల్లో ఉన్న కోటమీ నాయకులు, కార్యకర్తల సహకారంతో సంతకాల సేకరణ చేపట్టి కలెక్టర్‌కు నివేదిక ఇవ్వాలని కైపు వెంకటకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. "మన ప్రాంత ప్రయోజనాల కోసం అన్ని పార్టీల నాయకులు ఏకం కావాలి. ఈ మూడు మండలాలు మార్కాపురం జిల్లాలో కలిస్తే ప్రతి ఒక్కరూ నష్టపోతారు. అందుకే ఇవి ప్రకాశం జిల్లాలోనే కొనసాగాలి" అని వెంకట కృష్ణారెడ్డి

## పవన్ మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి దిగ్భ్రాంతి



**పర్చూరు,ఆగస్టు 31 (నవభూమి):** చింతపల్లిపాడుకు చెందిన,తెలుగు ప్రొఫెషనల్ వింగ్ పర్చూరు నియోజకవర్గ అధ్యక్షుడు వేంపరాల జితేంద్ర పవన్ కుమార్ మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పవన్ మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మరణం తీవ్ర విచారకరమన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యున్నతి కోసం, తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అభివృద్ధి కోసం విశేష కృషి చేశారని గుర్తు చేశారు. ప్రొఫెషనల్ వింగ్ లో పవన్ చురుగ్గా పాల్గొన్నాడని, ఆయన మరణ వార్తను జీర్ణించుకోలేకపోతున్నట్లు వెల్లడించారు. పవన్ మృతి కుటుంబ సభ్యులకు, తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అన్నారు. పవన్ ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు.

## దర్గాలో పర్వీన్ బాను ప్రార్థనలు



**అనంతపురం, ఆగస్టు 31, నవభూమి:** పెనుకొండ సమీపంలోని జాతీయ రహదారి పక్కన వెలసిన హజ్రత్ సయ్యద్ బెహలూల్ షా ఖాద్రీ స్వామి ను రాష్ట్ర స్వచ్ఛంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ బాను ఆదివారం దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆమె పీఠాధిపతి ఆదోని షక్ షా వలీ తో మాట్లాడారు. మహిమాన్విత స్వామి అని పేర్కొన్నారు. అనంతరం పెనుకొండ పట్టణంలో ఉన్న బాబయ్య స్వామి దర్గాను సందర్శించారు. విలేకరులతో మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల సంక్షేమం ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే సాధ్యం అవుతుందని తెలిపారు. తనకు రెండవ సారి గుర్తించి రాష్ట్ర స్థాయి పదవి ఇవ్వడం పట్ల ఆమె ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## సీనియర్ జర్నలిస్టుకు మాతృవియోగం



**ఆత్మకూరు నవభూమి ఆగస్టు 31:** ఆత్మకూరు ఆంధ్రజ్యోతి ఆర్‌సి ఇంచార్జ్ ,సీనియర్ జర్నలిస్ట్ బైనబోయిన.వెంకటేశ్వర్లుకు మాతృవియోగం కలిగింది. ఆయన తల్లి బైనబోయిన.చిన్నక్క వైద్య చికిత్సలు పొందుతూ ఆదివారం ఉదయం ఆత్మకూరులో స్వర్గస్తులైనారు. దాంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు గా విలపించారు .రేపు అనగా సోమవారం ఉదయం 9 గంటలకు అనంతసాగరం మండలం కామిరెడ్డి పాడు గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వారి కుటుంబానికి ఆత్మకూరు ప్రాంత జర్నలిస్టు లు , నాయకులు, అధికారులు సంతాపం తెలియ చేశారు.

## ఏపీ స్టేట్ ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ లక్ష్మీనారాయణ కలిసిన టిడిపి నాయకులు




**ఉప్పలగుప్తం(నవభూమి):** ఏపీ స్టేట్ ఆక్వా కల్చర్ డెవలప్ మెంట్ అథారిటీ దేశంశెట్టి వెంకట లక్ష్మీనారాయణ నియమితులైన సందర్భంగా ఆయన స్వగృహం నందు మర్యాదపరంగా కలిసిన టిడిపి నాయకులు ఉప్పలగుప్తం సొసైటీ అధ్యక్షులు చిక్కం ఉమేష్, రవణం మధు, పేయ్యల దుర్గారావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు చిక్కం కాసు తదితరులు పాల్గొన్నారు,

## వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆమంచి కృష్ణమోహన్

**బాపట్ల - నవభూమి :** వేటపాలెం హిమాంనగర్ నగర్ లో ఊరేగింపు ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆమంచి. ఆదివారం వేటపాలెం హిమాంనగర్ నగర్ లో మల్లెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకడు విగ్రహం వద్ద ఊరేగింపు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న చీరాల మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్



### ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ సిబ్బందిని

# ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి








**బాపట్ల - నవభూమి :** ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ సిబ్బందిని ఘనంగా సన్మానించి ఆత్మీయంగా వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి. సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖకు సేవలు అందించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి కొనియాడారు. బాపట్ల జిల్లా పిజిఆర్ఎస్ సెల్‌లో ఎస్.ఐ గా విధులు నిర్వహించిన డి.వి.డేవిడ్, స్పెషల్ బ్రాంచ్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేసిన ఎన్.రామకోటేశ్వరరావు లు ఉద్యోగ విరమణ పొందారు. ఆదివారం స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ వారికి, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో పూలమాల వేసి, దుశ్శాలువా కప్పి ఘనంగా సన్మానించి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. పిజిఆర్ఎస్ సెల్‌లో ఎస్.ఐగా విధులు నిర్వహించిన డి.వి. డేవిడ్ 1983 సంవత్సరంలో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో ప్రవేశించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అనేక పోలీస్ స్టేషన్‌లలో సమర్థవంతంగా సేవలు అందించారు. కానిస్టేబుల్ స్థాయి నుండి పదోన్నతులు పొంది, చివరిగా ఎస్.ఐగా పనిచేశారు. 43 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందారు. బాపట్ల జిల్లా స్పెషల్ బ్రాంచ్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేసిన ఎన్. రామకోటేశ్వరరావు 1987 సంవత్సరంలో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అనేక పోలీస్ స్టేషన్‌లలో సేవలందించారు. కానిస్టేబుల్ స్థాయి నుండి పదోన్నతి పొంది హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించారు. 39 సంవత్సరాల పాటు పోలీస్ శాఖలో విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇతర ప్రభుత్వ ఉద్యోగాలతో పోలిస్తే పోలీస్ శాఖ విధులు భిన్నంగా, ఒత్తిడితో కూడుకొని ఉంటాయన్నారు. 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు భద్రత కల్పించవలసిన గొప్ప బాధ్యత పోలీస్ శాఖపై ఉంటుందని తెలిపారు. ప్రజలకు నేరుగా సేవలు అందించడం పోలీస్ ఉద్యోగంతోనే సాధ్యమని, అలాంటి బాధ్యతాయుతమైన ఉద్యోగంలో చేరడం గొప్ప అదృష్టమన్నారు. సుదీర్ఘకాలం పాటు విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని కొనియాడారు. వారికి అండగా ఉంటూ సహకారం అందించిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ శాఖలో విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న వారిని ఘనంగా సన్మానించే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. పదవీ విరమణ తరువాత కుటుంబ సభ్యులతో సంతోషంగా, ఆరోగ్యంపై దృష్టి సారిస్తూ ఆహ్లాదకరంగా గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన తర్వాత కూడా జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఎటువంటి సమస్యలు వచ్చినా నేరుగా వచ్చి తెలియజేయవచ్చునని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు ఏఆర్ డీఎస్పీ పి. విజయసారథి, వెల్ఫేర్ ఆర్.ఐ. మౌలిద్దీన్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పరిటాల రవి వ్యక్తి కాదు.. శక్తి



**ధర్మవరం, నవభూమి:-** పరిటాల రవి వ్యక్తి కాదు... ఒక శక్తి అని టీడీపీ నా యకులు కొనియాడారు. మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 67వ జయంతి సందర్భంగా శనివారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్, మాజీ మంత్రి పరిటాల రవి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలో రోగులకు తెలుగుమహిళలు, టీడీపీ నాయకులు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. టీడీపీ కార్యాలయం వద్ద పేదలకు అల్పా హారం విందు ఏర్పా టుచేశారు. పరిటాల రవి ఆశయ సాధనకు పరిటాల శ్రీరామ్ నాయ కత్వంలో ముందుకు వెళ్తున్నామన్నారు. టీడీపీ నాయకులు కమతం కాట మయ్య, చింతలపల్లి మహేశచౌదరి, పరిశే సుధాకర్, ఫణికుమార్, పురు షోత్తంగౌడ్, చింతపులుసు పెద్దన్న, భీమనేని ప్రసాద్‌నాయుడు, మాధవ రెడ్డి, నాగూర్ హుస్సేన, రాళ్లపల్లి షరీఫ్, అత్తర్‌రహీం, జింకల రాజన్న, చీమల రామాంజి, కరెంటు ఆది, రాంపురం శీన, చిన్నూరు విజయ్‌చౌదరి, బొట్టు కిష్ట, సాయిక్రిష్ణ, పల్లపు రవి, బీరే శ్రీరాములు, టైలర్ గోపాల్, అడ్డ మహేశ,, గోసల శ్రీరాములు కేతినేని రాజ తదితరులు పాల్గొన్నారు. ధర్మవరంరూరల్: పేదప్రజల ఆశాజ్యోతి పరిటాల రవీంద్ర అని టీడీపీ ధర్మవరం మండల నాయకులు కొనియాడారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మాజీ మంత్రి పరిటాల రవీంద్ర జయంతి వేడుకలకు గ్రామాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లారు. కేక్ కట్ చేసి ఆయన సేవలను కొనియాడారు. బత్తలపల్లి : మండలకేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో శనివారం మాజీ మంత్రి పరిటాల రవీంద్ర జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కదిరి: మాజీ మంత్రి పరిటాల రవీంద్ర జయంతిని శనివారం స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఇంట్లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి టీడీపీ నాయకులు నివాళులు అర్పించారు. టీడీపీ రాష్ట్ర మైనారిటీ నాయకురాలు పర్వీనాబాను, మార్కెట్ యార్డు వైస్‌చైర్మన కొమ్మినేని గం గ య్య నాయుడు, కౌన్సిలర్ సావిత్ర మ్మ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు డై మండ్ ఇర్ఫాన తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కుప్పం పర్యటన విజయవంతం



**కుప్పం, నవభూమి:-** శ్రీశైలం ప్రాజెక్టునుంచి 738 కిలోమీటర్లు సాగి, తరలి వచ్చిన కృష్ణమ్మకు కుప్పంలోని పరమసముద్రం చెరువు వద్ద హంద్రీ-నీవా కాలువలో ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం జలహారతి ఇచ్చారు. ఆ సమయంలో ఆయన ఆహార్యం చూసిన జనం ఆశ్చర్యపోయారు. శాంతిపురం మండలంలో ఇటీవలి స్వగృహ ప్రవేశంలో తప్ప, ఆయన కుప్పం ప్రజలకు ఎన్నడూ, ఏ కార్యక్రమంలోనూ పంచెకట్టులో కనిపించకపోవడం, ఇప్పుడు నిండైన పంచెకట్టుతో కనువిందు చేయడమే వారి ఆశ్చర్యానికి కారణం. కేవలం జలహారతి సమయంలోనూ కాదు.. తర్వాత జరిగిన బహిరంగ సభలో కూడా ఆయన పంచెకట్టు, షర్టుతోనే పాల్గొనడం వారిలో మరింత ఆశ్చర్యంతోపాటు ఆనందాన్ని కలిగించింది. తెలుగు సంప్రదాయంలో గంగమ్మను పూజించుకోవడమే కాక, సంప్రదాయ దుస్తులను పర్యటన ఆద్యంతం ధరించడం ప్రధాన విశేషంగా ప్రజలు చెప్పుకున్నారు. అంతేనా.. చంద్రబాబు ప్రసంగం ఎప్పటిలా హైఫై గా సాగలేదు. జలాలు.. పొలాలు.. హలాలు.. ఆయన వాక్యంలో అడుగడుగునా పలకరించాయి. సభ ప్రారంభంనుంచి ముగిసే వరకూ ఆయన పెదవులపై సంతృప్తికర హాస రేఖలు తొంగిచూశాయి. షెడ్యూల్ ప్రకారం చంద్రబాబు కచ్చితంగా ఉదయం 10.30గంటలకు శాంతిపురం మండలం కడపల్లె వద్ద గల ఇంటినుంచి బయటకు వచ్చి వివిధ పథకాల లబ్ధిదారులతో అప్పటికే నిండిన ఆర్టీసీ బస్సు ఎక్కారు. ఒక కుటుంబ సభ్యుడిలా వారిని పలుకరిస్తూ, కష్టసుఖాలు ఆరాతీస్తూ, పథకాల ద్వారా పొందుతున్న లబ్ధి వివరాలు తెలుసుకుంటూ పరమసముద్రం చెరువు వద్దకు చేరుకున్నారు. సమీపంలోని హంద్రీ-నీవా కాలువలో ముహూర్తం వేళ అయిన ఉదయం 11.30 గంటలకు జలహారతి ఇచ్చి కృష్ణమ్మకు పూజలు చేశారు. తర్వాత పైలాన్ ఆవిష్కరణకు ముందు హంద్రీ-నీవా రూట్ మ్యాప్ పరిశీలించారు. సంబంధిత ఫొటోలతో కూడిన ఎగ్జిబిషన్ సందర్శించారు. హెచ్ఎన్ఎసఎస అధికారులు ఆయా వివరాలను సీఎంకు వివరించారు. కాలువ పొడవునా సీసీ కెమెరాలు పెట్టి భద్రతా చర్యలు తీసుకోవాలని, హంద్రీ-నీవా కాలువ ప్రయాణం, అందుకు ప్రభుత్వం పడిన ఇబ్బందులు, సాధించిన విజయాలు, ఫలితాలను సూచించేలా, చిన్నలు పెద్దలకు అర్థమయ్యేలా నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర కేంద్రాలలో ప్రత్యేకమైన ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అందుకు ఎంత వ్యయమైనా భరించేందుకు తాను సిద్ధమన్నారు. అనంతరం హంద్రీ-నీవా కాలువ నిర్మాణం పూర్తయి కృష్ణా జలాలు కుప్పం చేరినందుకు గుర్తుగా నిర్మించిన పైలాన్‌ను ఉదయం 11.50 గంటలకు ఆవిష్కరించారు. అనంతరం చంద్రబాబు జనాల ఆనందాన్ని పంచుకుంటూ వారితో కలిసి సెక్యూరిటీ లేకుండా కాలువ గట్టు వెంట పరమసముద్రం చెరువు వద్దకు నడుచుకుంటూ వెళ్లిపోయారు. అక్కడ అప్పటికప్పుడు సిద్ధం చేసిన బెలూన్ తెప్పలో ఎక్కి చెరువంతా కలియదిరిగారు. ఈ కార్యక్రమం షెడ్యూల్‌లో లేకపోయినా ఆయనలో ఉరకలు వేసే ఉత్సాహం ఈ పనిచేయించింది. తర్వాత సుమారు గంట ఆలస్యంగా మధ్యాహ్నం 1.45 గంటలకు బహిరంగ సభావేదికకు చేరుకున్నారు.

## జితేంద్ర పవన్ కుమార్ అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలూరి





**పర్చూరు, ఆగస్టు 31 (నవభూమి):** చింతపల్లి గ్రామానికి చెందిన తెలుగు ఫ్రెషషనల్ వింగ్ పర్చూరు నియోజకవర్గ అధ్యక్షులు వెంపరాల జితేంద్రకుమార్ అంతిమయాత్రను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొని జితేంద్ర పవన్ కుమార్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అధైర్యపడవద్దని అండగా ఉంటానని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వారికి భరోసా ఇచ్చారు. ఏ కష్టం వచ్చినా వెన్నంటే ఉంటానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీకి జితేంద్ర పవన్ కుమార్ లేని లోటు తీరనదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనే వాడని గుర్తు చేశారు. అనంతరం అంతిమయాత్రలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వెన్నంటే ఉన్నారు.

## మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి బల్లా పల్లవి కేనా?

### త్వరలో ప్రకటన వెలువడే అవకాశం



**అనంతపురం ఆగస్టు 31 నవభూమి బ్యూరో:** అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని చాలామంది టిడిపి నేతలు, కూటమి ప్రభుత్వ నాయకులు ఆశిస్తున్నారు. అయితే మాజీ కార్పొరేటర్ తెలుగుదేశం పార్టీ మహిళ నాయకురాలు బల్లా పల్లవికే మార్కెట్ యార్డు చైర్మన్ పదవి వచ్చే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఐవిఆర్ కాల్స్‌లో కూడా బల్లాపల్లవికే కాలర్స్ ఎక్కువ మద్దతు ఇవ్వడంతో మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని బల్లా పల్లవి కే ఇచ్చే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. బల్లా పల్లవి కుటుంబం టిడిపి పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. 2014 నుండి 2019 వరకు ఐదేళ్లపాటు కార్పొరేటర్ గా బల్లా పల్లవి పని చేశారు. కార్పోరేటర్ గా ఉన్నప్పుడు ఆమె డివిజన్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో వారికి బల్లా పల్లవి అండగా నిలిచారు. ఆమె డివిజన్లో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేశారు. కరోనా సమయంలో రోగులకు శానిటైజర్లు మాస్కులు అందజేశారు. 2019 నుండి 2024 వరకు టిడిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏమాత్రం భయపడకుండా వైసిపి ప్రభుత్వం చేసిన విధానాలకు వ్యతిరేకంగా ఆమె పోరాటం చేశారు. వైసిపి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులకు కూడా భయపడకుండా పోరాటం చేసి కూటమి ప్రభుత్వం అధికారంలోకి తీసుకురావడానికి ఎంతో కృషి చేశారు. కాబట్టి కూటమి ప్రభుత్వం ఆమెకు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి కట్టబెట్టడానికి ప్రయత్నాలు సాగిస్తోంది. రెండు, మూడు రోజుల్లో నామినేటెడ్ పదవులను అధిష్టానం అనౌన్స్ చేసే అవకాశం లేకపోలేదు.

## పదవి విరమణ చేసిన రవీంద్రబాబుకు వీడ్కోలు పలికిన ఉద్యోగస్తులు,బంధుమిత్రులు

**నెల్లూరు,ఆగస్టు 31,(నవభూమి)::** 35 సంవత్సరాలుగా అటవీ శాఖలో వివిధ హోదాలలో విధులు నిర్వహించి.. పందిళ్ళ రవీంద్రబాబు పదవి విరమణ చేసిన సందర్భంగా నెల్లూరు నగరంలోని మినర్వా గ్రాండ్ హోటల్లో ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సన్మాన మహోత్సవ కార్యక్రమానికి పలువురు ఉద్యోగస్తులు,విశ్రాంతి ఉద్యోగస్తులు,బంధుమిత్రులు పాల్గొని.. ఉద్యోగ పదవీ విరమణ చేసిన పందిళ్ళ రవీంద్రబాబుకు పూలమాలలు, పుష్పగుచ్ఛాలు అందజేసి.. శాలువాలతో ఘనంగా సత్కరించి.. వీడ్కోలు పలికారు. 35 సంవత్సరాలుగా పందిళ్ళ రవీంద్రబాబు అటవీ శాఖలో వివిధ హోదాలలో విధులు నిర్వహించి.. ఆ శాఖలకే మంచి పేరు తీసుకుని వచ్చారని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన పందిళ్ళ రవీంద్రబాబు మాట్లాడుతూ తన విధి నిర్వహణలో సహకరించిన అధికారులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే తన ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవానికి పాల్గొని.. తనకు వీడ్కోలు పలికిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ ఉద్యోగస్తులు, బంధుమిత్రులు,తదితరులు పాల్గొన్నారు.





నవభూమి
www.navabhoomi.in
8 | విజయవాడ
సోమవారం
01 । సెప్టెంబర్ । 2025

## వినాయక చవితి నిమజ్జన వేడుకల్లో జడ్పీ చైర్మన్ గిరిజమ్మ



**అనంతపురం ఆగస్టు 31 నవభూమి:** వినాయకచవితి వేడుకలలో భాగంగా గణేశ ఉత్సవ సమితి వారి ఆధ్వర్యంలో స్థానిక సప్తగిరి సర్కిల్ వద్ద వినాయక చౌక్ లో ఏర్పాటు చేసిన గణపతికి నిమజ్జన కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మతాలకు, కులాలకు అతీతంగా, అందరు కలసి మెలసి జరుపోవడం,భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా వినాయక చవితి పర్వదినం జరుపుకోవడం, పలు ఆకృతుల్లో ఏర్పాటు చేసిన గణపతి ప్రతిమలు భక్తుల సకల విశేష పూజలు అందుకుని, ప్రజల కోర్కెలు తీర్చడానికి భూమిపైకి వస్తాడని, గణపతిని తిరిగి స్వర్గానికి పంపించడానికి గణపతి విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేస్తారని, ఈ నిమజ్జన వేడుకలలో ప్రజలందరూ సంతోషంగా, మేళ తాళాలతో గజాణున్ని వేడుకాగా నిమజ్జనం చేయడం చాలా సంతోషకరమని, ఈ నిమజ్జన వేడుకలకు సదుపాయాలూ అందించిన ప్రతి శాఖ అధికారులకు, భద్రతా ఏర్పాట్లు నిర్వహిస్తున్న పోలీసు శాఖ వారికి ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేసారు, ప్రజలందరూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా సురక్షితంగా నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ, ప్రజలందరికీ ఆ వినాయకుడి ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ మేయరు వసీం,డిప్యూటి మేయర్లు దాసరి వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, గణేశ ఉత్సవ సమితి కార్యవర్గం, పుర ప్రముఖులు పెద్ద ఎత్తున భక్తాదులు పాల్గొన్నారు.

## మరమ్మతులకు నోచుకోని రోడ్లు,వంతెనలు

**మాడుగుల సెప్టెంబర్ 1 నవభూమి:** మండలంలోని తాటిపర్తి గ్రామం నుండి బుచ్చియ్యపేట మండలం వడ్డాది గ్రామం వరకు డిసెంబర్ 2024లో రోడ్లు భవనాల శాఖ తారు రోడ్డుకు మరమ్మత్తులు వెడల్పు కు సంబంధించి సుమారు 24 కోట్ల రూపాయలు మంజూరు అయినప్పటికీ నేటికి ఎనిమిది నెలలు పూర్తి అవుతున్న మరమ్మత్తు పనులు అసంపూర్తిగానే మిగిలిపోయాయి. రోడ్లు వంతెనలు కనీస మరమ్మతులకు నోచుకోక పోవడంతో ప్రయాణికులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.ప్రజా ప్రతినిధులు, అధికారులు, గుత్తేదారులు నిర్లక్ష్యం కారణంగా ఈ తారు రోడ్డుకు సకాలంలో మరమ్మత్తులు చేపట్టక పోవడంతో రోడ్డుకు పడిన పెద్దపెద్ద గుంతల లో నుండి ప్రయాణం సాగించడానికి వాహన దారులు నా నా అగచాట్లు పడుతున్నారు.అలాగే బుచ్చియ్యపేట మండలం వడ్డాది మరియు విజయ రామ రాజు పేట వద్ద గొట్టాల వంతెన ఇటీవల కురిసిన వర్షాలకు కొట్టుకుపోవడంతో మండలం నుండి చోడవరం కి రాకపోకలు సాగించడానికి ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు. ఎన్నికలకు ముందు మాడుగుల ఘాట్ రోడ్డు జంక్షన్ లో నిర్వహించిన సమావేశంలో ప్రస్తుత మంత్రి నారా లోకేష్ తాము అధికారంలోకి రాగానే రోడ్లు, వంతెనలను సత్వరం పూర్తి చేస్తామని వాగ్దానం చేసినప్పటికీ అమలకు నోచుకోవడం లేదు.ఎన్డీఏ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఏడాది దాటినప్పటికీ ప్రజలకు కనీస నిత్యవసరాలు అయిన రోడ్లు, తాగునీరు, వైద్యం వంటి వసతులను కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి మరమ్మతులకు గురైన రోడ్లు, వంతెనల పనులను సత్వరం పూర్తిచేసి రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నేడు కలెక్టరేట్లో ప్రజా పరిష్కార వేదిక

### జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



**బాపట్ల - నవభూమి :** సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం కలెక్టరేట్లో జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి నేడు ఒక ప్రకటన తెలియ జేశారు. సోమవారం కలెక్టర్ వారి కార్యాలయం నందు మరియు ప్రతీ మండల స్థాయిలోని రెవెన్యూ కార్యాలయల్లో , రేపల్లె మరియు చీరాల రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లో జరుగుతుందని కలెక్టర్ తెలియ జేశారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసు కోవడానికి లి%వీవవనిశీయిఎ.ఖజూ.ప్రశీజ.అలలి%(మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని అయన తెలియ జేసారు.అలాగే వారి యొక్క అర్జీల నమోదు , నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి లి1100లి (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని కూడా కలెక్టర్ తెలిపారు.

## సచివాలయ సిబ్బందితో కలిసి నాయకులు పెన్షన్ పంపిణీ చేయాలి

### బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు



**బాపట్ల - నవభూమి :** బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలుగుదేశం, జనసేన , బీజేపీ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ ఒకటో తారీకు సోమవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల లోపు అధికార యంత్రాంగంతో పాటు వార్డులలో వార్డు ప్రెసిడెంట్లు,పంచాయతీలలో పంచాయతీ ప్రెసిడెంట్లు ఇంటింటికి తిరిగి పెన్షన్లను లబ్ధిదారులకు అందచేయాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పిలుపునిచ్చారు.

## వైభవంగా గణేష్ నిమజ్జనం ఊరేగింపు



**ఆత్మకూరు నవభూమి ఆగస్టు 31:** గణేష్ ఉత్సవాల్లో భాగంగా విగ్రహ నిమజ్జనాలు మండలంలో వైభవంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో ఐదవ రోజున గణేష్ నిమజ్జనం ఊరేగింపులు నిర్వహించారు. కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఉత్సవాలు జరిగాయి. ఏఎస్పేట బస్టాండ్లో గణేష్ లడ్డూ వేలంపాట భారీగా నమోదయింది. గతంలో ఎన్నడూ లేని విధంగా సుమారు 80 వేల రూపాయలుకు అబ్బి కుమారుడు రమేష్ వేలంపాట లో లడ్డు దక్కించుకున్నారు. కమిటీ తరపున అభినందనలు తెలియజేశారు.

## అభివృద్ధి ఎక్కడ బ్రదర్స్..?

**ఆత్మకూరు, నవభూమి:-** రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాషరెడ్డి స్వగ్రామం మండలంలోని తోపుదుర్తి సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని తోపుదుర్తి బ్రదర్స్ గొప్పలు పోతుంటారు. వారి స్వగ్రామంలోనే అభివృద్ధి కరువైంది. గెలిపించిన ఊరినే తోపుదుర్తి సోదరులు పట్టించుకోలేదని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. గ్రామంలో 520 కుటుంబాలు నివాసముంటున్నాయి. వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం చేశారనే విమర్శలు ఉన్నాయి. గ్రామంలో తాగునీరు లేక, మురుగునీటితో నిండిన వీధులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రోడ్లపైనే మురుగునీరు గ్రామంలో మురుగు కాలువలు లేక రోడ్డుపైనే మురుగు నీరు ప్రవహిస్తోంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్ల ముందు నడవలేకపోతున్నారు. పీర్ల మసీదు వీధి, ప్రధాన రోడ్డు, బీసీ కాలనీ, వాల్మీకి విగ్రహం పడమటి వీధి, చెరువు దారి పక్క వీధి, కాపుగేరి తదితర ప్రాంతాల్లో మురుగు నీటితో తీవ్ర అసౌకర్యంగా మారింది. రోడ్లపైనే మురుగునీరు నిల్వ ఉంటోంది. దుర్వాసన వెదజల్లుతోందని గ్రామస్థులు వాపోతున్నారు. సమస్యలతో సతమవుతున్నామని వాపోతున్నారు.

# సమాజంలో రుగ్మతలు రూపుమాపాలి




**హిందూపురం, నవభూమి:-** సమాజాన్ని పట్టి పీడిస్తున్న మాదకద్రవ్యాలు, బాల్యవివాహాలు, తదితర రుగ్మతలను రూపుమాపాలని అదనపు జిల్లా న్యాయాధికారి కంపల్లె శైలజ అన్నారు. శనివారం మండలంలోని వినాయకనగర్లో న్యాయవిజ్ఞానసదస్సు నిర్వహించారు. న్యాయాధికారి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించి ఉత్తములుగా తీర్చిదిద్దాలన్నారు. ప్రస్తుత తరుణంలో మాదకద్రవ్యాలు పట్టి పీడిస్తున్నాయన్నారు. వాటి నిర్మూలనకు కృషిచేయాలన్నారు. బాల్యవివాహాలవల్ల చాలా అనర్థాలు వస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ న్యాయం పొందవచ్చని, చట్టం దృష్టిలో అందరూ సమానమేనన్నారు. డీటీ మైనుద్దీన, సర్పంచ భాగ్యమ్మ, న్యాయవాదులు కళావతి, సంతోషకుమారి, రవిచంద్ర, ప్రకాశ, నరేష్ పాల్గొన్నారు.విద్యతోనే జీవితాల్లో మార్పు విద్యతోనే జీవితాల్లో మార్పు వస్తుందని హిందూపురం సీనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి వెంకటేశ్వర నాయక్ అన్నారు. మండలంలోని దిగువపల్లి తండాలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి న్యాయాధికారి హాజరై నమాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల కోసం రాజ్యాంగం ప్రత్యేక హక్కులు కల్పించిందన్నారు. అన్ని రకాలుగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ కులాలను అందరితో సమానంగా రాజ్యాంగం హక్కులు కల్పించిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రధానంగా పిల్లలను విద్యావంతులుగా తీర్చిద్దాలన్నారు. విద్యతోనే వెనుకబడిన జీవితాల్లో మార్పు వస్తుందన్నారు. ఎంతో మంది వెనుకబడిన కులాల్లో జన్మించినా వారు విద్యావంతులు కావడంతోనే అత్యున్నత స్థాయిలో ఉండగలుగుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ట్రైబల్ యాక్ట్, పోక్సో చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. న్యాయవ్యవస్థలో అందరూ సమానమేనని, ఎవరు తప్పు చేసినా శిక్ష ఒక్కటే ఉంటుందన్నారు. బాల్య వివాహాలకు దూరంగా ఉంటూ పిల్లలకు సరైన వయసు వచ్చిన తరువాతే వివాహాలు చేయాలన్నారు. కార్యక్రమంలో డీటీ జగన్నాథం, ఎంపీడీఓ రమణమూర్తి, సర్పంచ నీలాబాయి, కార్యదర్శి భాస్కర్, బాబేనాయక్, చంద్రానాయక్, కృష్ణానాయక్, న్యాయవాది కృష్ణమూర్తి పాల్గొన్నారు.మండలంలోని మల్లినమడుగు దళిత కాలనీలో శనివారం కాలనీవాసులకు రెవెన్యూ ఇనస్పెక్టర్ గిరియప్ప పౌరహక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. చట్టాల గురించి విద్య ఆవశ్యకత, సమాజంలో జరుగుతున్న సంఘటనలు, వివిధ అంశాల గురించి ప్రజలకు వివరించారు. ఏఎసఐ హిదాయతుల్లా, వీఆర్ఓ గిరి, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# ఎదగాలి.. ఒదగాలి!



**ఏలూరు నవభూమి:-** కమలంలో కొత్త ఒరవడికి విశ్వప్రయత్నాలు జరు గుతున్నాయి. ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో పార్టీ కాస్తో, కూస్తో బలపడేలా ప్రయత్నాలు సాగాయి. కొన్ని నియోజక వర్గాల్లో పార్టీ అనుకున్నంతగా పురోగతి సాధించలేకపోయింది. అయితే ఈసారి కైకలూరు నియోజకవర్గంలో కమలానికి సరైన మద్దతే లభించి అక్కడ ఎమ్మెల్యేగా డాక్టర్ కామినేని శ్రీనివాస్ రెండోసారి ఎన్నికయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ముందుండడం, పార్టీ కార్యక్రమాల అమలులో చొరవ చూపడం కైకలూరులో కొంత కలిసొచ్చింది. ఇక మిగిలిన స్థానాల్లో బీజేపీ చాన్నాళ్ల నుంచి విరామం లేకుండా శ్రమిస్తూనే ఉంది. పార్టీ బలబలాలు తెలియాలంటే గత ఎన్నికల్లో ఉమ్మడిగా కాకుండా ఒంటరిగా పోటీ చేస్తే తెలిసి ఉండేది. కూటమి పేరిట పోటీకి దిగడంతో ఏ నియోజకవర్గాల్లో బీజేపీ ఓట్ల శాతం ప్రభావితం చేసిందో అంచనా వేయడానికి వీల్లేకుండా పోయింది. అంతకుముందు బీజేపీ రాష్ట్ర అ?ధ్యక్షుడిగా సోము వీర్రాజు ఉండడం ఒక ఎత్తయితే, ఆ తర్వాత దగ్గుబాటి పురందేశ్వరి గత ఎన్నికల సమరంలో కీలకపాత్ర వహించారు. దీనికి తగ్గట్టుగానే జిల్లా కమిటీలను కాస్తో,కూస్తో ప్రక్షాళన చేశారు. క్షేత్రస్థాయిలో శ్రమిస్తున్న కొందరికి జిల్లా కమిటీలో స్థానం కల్పించగలిగారు. అయినా ఏదో లోటు పార్టీని వెన్నాడుతూనే వచ్చింది. క్షేత్రస్థాయిలో పార్టీ ఊహిం చిందొకటి, జరుగుతున్నది ఇంకొక్కటిగా మారింది. మరోమారు రాష్ట్ర నాయకత్వంలో కొత్తదనం నింపేం దుకు ప్రయత్నాలు జరిగాయి. రాష్ట్ర అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్ సారథ్య బాధ్యతలు స్వీకరించారు. జిల్లాల వారీగా పార్టీ స్థితిగతులపై దృష్టి పెడుతు న్నారు. ఇంతకుముందు రాష్ట్ర అధ్యక్ష హోదాలో ఎవరైనా జిల్లాలకు వస్తే సాదాసీదాగానే కార్యక్రమా లు సాగాయి. క్రియాశీలక కార్యకర్తలు మాత్రమే వెన్నంటి ఉండేవారు. జిల్లాల వారీగా పార్టీ బలపడే దిశగా పెద్దగా చర్చలు జరిగేవి కావు. సూచనలు, సల హాలు ఇవ్వాలని చెప్పి ముగించేవారు. క్షేత్రస్థాయిలో పార్టీ ఏ విధంగా అడుగులు వేస్తోంది, ఎవరు వెన్నంటి ఉండి నడిపిస్తున్నారు, గతానికి ఇప్పటికి తేడా ఏమిటనేది.. విశ్లేషణ కొరవడింది. అందుకనే గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఏలూరు లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయాలని భావించి ఏళ్ల తరబడి కష్టపడినా గారపాటి సీతారామాంజనేయ చౌదరి వంటి నేతలు వెనుకబడి పోవాల్సి వచ్చింది. పార్టీ పదవుల్లోనూ సీనియర్లకు మొఖం చాటేసి తాము ఎంపిక చేసిన వారికే ప్రాధాన్యం లభిస్తూ వచ్చింది. అయితే ఈ మధ్యనే కొంచెం మార్పు కనిపిస్తోంది.సాధారణంగా పార్టీ కార్యక్రమాల నిర్వహణ, చురుకుదనం, కేడర్‌లో ఊపు తెచ్చే నేతలకే బీజేపీలో అత్యంత ప్రాధాన్యత ఉండేది. చాన్నాళ్ల తర్వాత రాష్ట్ర కమిటీలో జిల్లాకు చెందిన ఇద్దరు నేతలకు ఉపాధ్యక్ష హోదా కల్పించి, ఆ మేర కేడర్‌లో కొంతలో కొంత ఉత్సాహం నింపగలిగారు. రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ఈ మేరకు ముందు చూపు ప్రదర్శించారు. జిల్లాలో బీజేపీ ఎమ్మెల్యే, సీనియర్ నేత కామినేని శ్రీనివాస్ కొనసాగు తుండగానే ఇదే జిల్లాలో పార్టీ కార్యవర్గంలో ఇద్దరి నేతలకు ఒకేస్థాయి కలిగిన పదవులు ఇవ్వడం తాజా పరిణామంగానే పార్టీ నేతలు భావిస్తున్నారు. ఉత్తరాంధ్ర ఇన్‌చార్జిగా ఉన్న గారపాటి సీతా రామాంజనేయ చౌదరి (తపన చౌదరి)ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నుంచి పదోన్నతి కల్పించారు. గత ఎన్నికల హయాంలో బీజేపీ అగ్రనేత రాజ్‌నాథ్‌సింగ్ జిల్లాలో పర్యటిం చేందుకు వీలుగా సన్నాహాలు చేసిన వారిలో తపన చౌదరి ఒకరు. ఈ ప్రాంతానికి సంబంధించి ఏలూరునే టార్గెట్‌గా చేసుకుని పార్టీ అగ్రనేతలు వచ్చినా, పలు కమిటీలకు చెందిన నేతలు వచ్చినా ఈ ప్రాంతాన్నే సిఫారసు చేసేవారు. ఇప్పుడు ఎలాగూ జిల్లా నాయకత్వంను చౌటపల్లి విక్రమ్ కిశోర్ సాధ్యమైనంత మేర ముందుకు నడిపేందుకు ప్రయత్ని స్తున్నారు. ఆయనతో పాటు పార్టీలో ఉన్న కృష్ణప్రసాద్, సుధాకర్ కృష్ణ వంటివారు పార్టీ కార్యక్రమాల్లో ఇప్పటికి చురుగ్గానే ఉన్నారు.

# వచ్చే ఏడాది చిత్తూరుకు కృష్ణా జలాలు



**కుప్పం, నవభూమి:-** వచ్చే ఏడాది చిత్తూరుకు కృష్ణా జలాలను తీసుకువస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా ప్రజలకు హామీ ఇచ్చారు. కుప్పం దాకా ప్రస్తుతం హంద్రీ-నీవా కాలువను తీసుకు వచ్చామని, వచ్చే ఏడాది ఇదేరకంగా చిత్తూరుకు కాలువలను నిర్మిస్తామని, అందుకోసం ఇప్పటినుంచే ప్రణాళికలు సిద్ధం చేయమని అధికారులను ఆదేశించామని పేర్కొన్నారు.కుప్పంలో కృష్ణా జలాలకు హారతి ఇచ్చిన ఆయన గంగమ్మకు నమస్కరించి, పసుపు కుంకుమ, పూలతో పూజించారు. అనంతరం హంద్రీ-నీవా కుప్పం ఉప కాలువ నిర్మాణం పూర్తయిందన్న గుర్తుగా కాలువ ఒడ్డున నిర్మించిన పైలాన్‌ను ఆవిష్కరించారు. అక్కడే జలవనరుల శాఖ ఏర్పాటు చేసిన హంద్రీ-నీవా కాలువ నిర్మాణానికి సంబంధించిన ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. అనంతరం పరమసముద్రం చెరువు సమీపంలో ఏర్పాటు చేసిన సభావేదికకు చేరుకుని ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.కుప్పంనుంచి వరుసగా 8 సార్లు ఎమ్మెల్యేగా తనను గెలిపించిన జనం అభిమానం నిలబెట్టుకోవడానికి కృతజ్ఞతాపూర్వకంగా హంద్రీ-నీవా కాలువ నిర్మాణం పూర్తి చేసి కృష్ణా జలాలను మీ ముంగిటిదాకా తీసుకువచ్చానని చెప్పారు.ప్రస్తుతం తరలివస్తున్న కృష్ణా జలాలతో కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లో 110చెరువులు నింపుతామన్నారు. కుప్పం నియోజకవర్గంలోని 520 చెరువులకు నీళ్లిస్తామని, గొలుసుకట్టు చెరువులు ఉన్నాయని, లేనిచోట చెక్ డ్యాముల ద్వారా నీటిని నిలువ ఉంచుతామన్నారు. పాలారు నదిమీద చెక్ డ్యాములు మరమ్మతులు చేయడమే కాక, కొత్త చెక్ డ్యాములు నిర్మిస్తామని, అన్ని చెరువులకు అంచనాలు తయారు చేసి పూడికతీత, మరమ్మతు పనులు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ పనులన్నీ ఏడాదిలో పూర్తయ్యేలా ప్రణాళిక రచిస్తున్నామన్నారు. అయితే వరి వేసి నష్టపోవద్దని, వాణిజ్య పంటలు సాగు చేసి లాభాలు గడించాలని పిలుపునిచ్చారు.మెగా డీఎస్సీలో నెగ్గి కుప్పంలో ఏకంగా 52 మంది టీచర్లు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. దీనివల్ల ఇక్కడి పాఠశాలల్లో ఖాళీలు ఏర్పడకుండా చదువులు చక్కగా సాగుతాయని చెప్పారు. కుప్పంలో కడా ద్వారా 12 ప్రాజెక్టులు వచ్చాయని, వీటి ద్వారా ప్రత్యక్షంగా 15600 మందికి, పరోక్షంగా 26,500 మందికి ఉద్యోగ, ఉపా?ధి అకాశాలు లభించాయన్నారు. ప్రత్యేకంగా నిర్మించనున్న అంతర్రాష్ట్ర రహదారుల ద్వారా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల ప్రధాన నగరాలకు మరింత దగ్గరి మార్గాలు ఏర్పడుతాయని చెప్పారు. డిసెంబరులో విమానాశ్రయ నిర్మాణం ప్రారంభిస్తామన్నారు. తాను ఎన్నోసార్లు చెప్పినట్లు రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే ప్రాజెక్టులన్నింటినీ ముందుగా కుప్పానికి తీసుకు వచ్చి కుప్పం నియోజకవర్గాన్ని ఒక ప్రయోగశాలగా చేస్తానని చంద్రబాబు తెలిపారు.

# నేత్రదానంపై అవగాహన

**కర్నూలు నవభూమి:-** జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకుని శనివారం స్థానిక బి.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో నేత్రదానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారి డాక్టర్ సంధ్యారెడ్డి మాట్లాడుతూ నేత్రదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాల న్నారు. ఒక వ్యక్తి చనిపోయిన సమయం నుంచి 6 గంటలలోపు నేత్రదా నం చేయడానికి సంసిద్ధతను ఫోన ద్వారా తెలియ జేసినట్లయితే దగ్గరగా ఉన్న కంటి సేకరణ కేంద్రం వారు వచ్చి వారి నేత్రాలను సేకరించి అంధ త్వం గల వారికి ఉచితంగా అమర్చుతారన్నారు. ఆప్తమాలజిస్టు టెక్నీషి యన్స పరమేశ్వరరెడ్డి, మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో 350 మంది విద్యా ర్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ నాగస్వామి నాయక్ తన నేత్రాలు దానం చేయడానికి అంగీకార పత్రాన్ని డాక్టర్ సంధ్యారెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు విజయ శేఖర్, సోమేష్, సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.



## వారాల పండుగలో అమ్మవారిని దర్శించుకున్న చింతమనేని తనయుడు చింతమనేని ప్రేమ్ బాబు





**దెందులూరు ఆగస్టు 31 నవభూమి :** దెందులూరు మండలం ఉంద్రాజవరం గ్రామంలో జరుగుతున్న వారాల పండుగ వేడుకల్లో దెందులూరు మండల పార్టీ అధ్యక్షులు శ్రీ మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు) తెలుగు యువత అధ్యక్షులు శ్రీ మోతుకూరి నాని ఎమ్మెల్యే సహాయ కార్యదర్శి శ్రీ చింతమనేని విష్ణు సహా పలువురు కూటమి నాయకులతో కలిసి దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ కుమారుడు చింతమనేని ప్రేమ్ బాబు వేడుకల్లో పాల్గొని అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజ కార్యక్రమాలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఉంద్రాజవరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, యూనిట్ ఇంచార్జ్ బాయి రాంప్రసాద్, పార్టీ నాయకులు భారీ గజమాలతో స్వాగతం పలికి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. బ్యాంకు అధ్యక్షులు బొడ్డేటి మోహన్ బాబు, బీసీ సెల్ మండల అధ్యక్షులు నున్న లక్ష్మణ్ బాబు ఉంద్రాజవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, మహిళా సమైక్య సమావేశం

### నగరవణంలో సంస్థ చైర్మన్ డాక్టర్ బి శరత్




**బాపట్ల - నవభూమి :** మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, మహిళా సమైక్య సమావేశం నగరవణంలో సంస్థ చైర్మన్ డాక్టర్ బి శరత్ అధ్యక్షతన జరిగినది. ఉదయం యోగా కార్యక్రమం ద్వారా ప్రారంభమై, సాంస్కృతిక కార్యక్రమాలతో కార్యక్రమం ముగిసినది. సంస్థ చైర్మన్ డాక్టర్ బి శరత్ బోస్ యోగా కార్యక్రమాలు ప్రతి మనిషిలో శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందే విధంగా సహకరిస్తాయని, ప్రతిరోజు యోగా చేసి సంపూర్ణ ఆరోగ్యం పొందాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో సంస్థ అనేక కార్యక్రమాలు చేస్తున్నాయని అన్నారు. సంస్థ అధ్యక్షులు పంగులూరి. హరిప్రసాద్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు . సంస్థ ప్రధాన కార్యదర్శి గురజాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో పట్టణంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతూ, పర్యావరణ అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ఆపదల్లో ఉన్నవారికి సహకరిస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కోలా పద్మజ మాట్లాడుతూ మహిళల స్వయం ఉపాధి అభివృద్ధికి సంస్థ ద్వారా కృషి చేస్తున్నామని, ప్రతి మహిళ సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు వంకాయలపాటి హరిబాబు, కోశాధికారి సిహెచ్. కేశవులు, జాయింట్ సెక్రెటరీ సూరిబాబు, ఆర్ట్స్ కాలేజీ విశ్రాంత అధ్యాపకులు జి. శాంతారామ్ , కరణం రవీంద్రబాబు, సంస్థ సభ్యులు తోట రామాంజనేయులు, కోలా సుబ్బారావు, ఎం. ప్రసన్నాంజనేయులు, సింగారావు, మంజులత, శ్రీలక్ష్మి అనంత కుమారి, మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

## ఊటీలో ఉమ్మడి ఏనుగుల దాడిలో బాపట్ల వాసి సుకుందర్ మృతి



**బాపట్ల - నవభూమి :** తమిళనాడులోని ఊటీలోనీ ఓ గ్రామంలో బాపట్ల దగ్గు మల్లి వారి పాలెం కి చెందిన పేర్లి బుజ్జి అలియాస్ సుగుణ రావు జీవనాధారం కోసం ఊటీలో ఒ ఎస్టేట్లో సూపర్వైజర్ గా పని చేస్తూ వచ్చిన జీతం కుటుంబానికి ఆధారంగా పంపిస్తూ జీవనం సాగిస్తున్న బుజ్జి అలియాస్ సుగుణ రావు ఆగస్టు 29న ఏనుగులు గుంపు ఎస్టేట్ వైపు మూకుమ్మడిగా వస్తున్న ఏనుగులను చూసి వాటిని దూరంగా తరిమెందుకు ప్రయత్నించగా అడవి ఏనుగు దాడిలో మృతి చెందాడు వీరి కుటుంబం పేదరికమైన కుటుంబం కూలీని నాలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వీరి కుటుంబంలో ఒక్కసారిగా విషాదం చోటు చేసుకుంది యువకుడి మరణ వార్త విన్న కుటుంబ సభ్యులు అకస్మాత్కులకు గురై బాధల్లో కన్నీరు , అయ్యారు ఆదివారం మృతుడి మృతదేహాన్ని బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ నుండి డిఎంపల్లి వరకు జోహార్లు నివాళులు అర్పిస్తూ ర్యాలీగా అతని గృహానికి చేర్చారు. దీనితో దగ్గు మల్లి వారి పాలెం లో విషాద ఛాయలు అల్లుకున్నాయి.

